ఈవారం కథ



# విత్ ది పర్మిషన్ ఆఫ్ ది చైర్

– వసుంధర

నా పేరు పాంచజన్యం కాదు. కానీ ఆ పేరులోనే నేను ప్రసిద్ధుణ్ణి. ఎందుకంటే అది నా కలం పేరు.

నేను వృత్తిరీత్యా రచయితను కాదు. నా చదువు సాహిత్యానికి సంబంధించిందీ కాదు. అయినా రచయితగా, సాహితీపరుడుగా నాకు చెప్పుకోదగ్గ గుర్తింపు లభించింది.

నేనొక సైంటిస్టుని. రాజకీయాలతో పరిచయం లేకుండా, వాటిపై ఆధారపడకుండా ఈ దేశంలోని సైంటిస్టు సైన్సుకు న్యాయం చేకూర్చగలగడం కష్టం. అలా న్యాయం చేకూర్చిన మహానుభావులెందరో లేకపోలేదు. కానీ నేను మహానుభావుణ్ణి కాదు.

నేను క్రమశిక్షణను పాటిస్తాను. నిజాయితీగా వ్యవహరిస్తాను. దేశానికి నావల్ల అంతో ఇంతో ప్రయోజనం కలిగితే సంతోషిస్తాను. అందువల్లనో ఏమో నాకు క్రమం తప్పకుండా ప్రమోషన్లు వచ్చాయి. ఆదే

ప్రోత్సాహమని నన్ను పోషించే ప్రభుత్వ సంస్థ భావిస్తుంది. కాదని సామాన్యుడెవరూ అనలేదు. కానీ నేను సామాన్యుణ్ణే కాను.

దేశం నన్ను పోషించడంలో చూపే శ్రద్ధ– నానుంచి ప్రయోజనం పొందడంలో చూపదు. పూర్వం వేద పండితులు కర్మకాండను నిత్యం చేసేవారు. మన దేశంలో ఇప్పుడా పనిని అధిక భాగం సైంటిస్టులు చేస్తున్నారు.

ఇది నాకు బాధగా వుండేది. ఆ బాధలోంచే నాలో రచయిత పుట్టుకొచ్చాడు. పాంచజన్యాన్ని పూరించాడు. నా అనుభవాల్లోంచి పుట్టుకొచ్చిన కథలు నాకు పేరును తెచ్చిపెట్టాయి. ఆ నేను మాత్రం నేను కాదు, పాంచజన్యం!

పాంచజన్యంగా నేను తెచ్చుకున్న పేరు ఏ స్థాయికి చేరుకుందంటే మా సంస్థలో కూడా నాకు అప్పజెప్పబడే పనులు సాహిత్యంతో ముడిపడసాగాయి. మా సంస్థనుంచి వచ్చే ప్రచార పత్రికకు నేనే ఎడిటర్నయ్యాను. అందులో సైన్సుకు సంబంధించిన వివరాలే ఎక్కువున్నా సాహిత్యపు స్పర్శ వున్న కారణంగా విలక్షణమై దేశమంతటా ఆ పత్రికకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. దాంతోపాటే నాకూనూ!

ఇలాంటి పరిస్థితుల్లో ఒకరోజున నాకొక ఫోన్‌కాల్ వచ్చింది, చరణ్ శర్మపై ఎంక్వయిరీ కమిటీకి నన్ను చైర్మన్‌గా వుండమన్న రిక్వెస్టుతో.

చరణ్‌శర్మ పేరు తెలియనివారుండరు సైంటిస్టులలో. అతడు వారి అసోసియేషన్‌కు నాయకుడు. వారి కోసం నిత్యం పోరాడుతూ ఎన్నో సాధించి పెట్టాడు. ఇంకా సాధించనున్నాడు. అతడంటే సంస్థ అధికారికి గిట్టదు. కారణం చాలా సామాన్యం. చరణ్‌శర్మ తనపై అధికారులను ప్రత్యేకంగా గౌరవించడు. చెప్పాలంటే అతడికి నోటి దురుసు కూడా ఎక్కువే. అతడు తన నోటి దురుసును అదుపులో వుంచుకోకపోవడానికి కారణం పై అధికారి లొసుగులే అని కొందరంటారు. అందుకని పై అధికారి అతడి లొసుగులను బయటపెట్టాలని తీర్మానించాడు. అతడు నిర్వహిస్తున్న ఒక రీసెర్చ్ ప్రాజెక్టు తీరుతెన్నులు అస్తవ్యస్తంగా వున్నాయని పై అధికారి భావించి ఫిర్యాదుచేయడంతో కథ మొదలయింది.

చరణ్‌శర్మకు నోటి దురుసుంటే వుండవచ్చునేమో కానీ కష్టపడి పనిచేస్తాడు. నిజాయితీతో వ్యవహరిస్తాడు. అందువల్ల ఎంక్వయిరీ కమిటీ వస్తుందంటే అతడే మాత్రమూ భయపడలేదు.

మన దేశంలో ఎవరు సక్రమంగా పనిచేయాలన్నా రూల్స్ అనే ముళ్ళబాట వుంటుంది. ఆ ముళ్ళు మనిషిని అప్రమత్తంగా వుంచడానికి కాక బాధించడానికే ఎక్కువగా ఉపయోగపడతాయి. అందువల్ల అన్ని స్థాయిల్లోనూ వాటిని ఎంతో కొంత అతిక్రమించడం జరుగుతూ వుంటుంది. అందుకు అనధికారంగా అధికారుల అనుమతీ వుంటుంది. చరణ్ శర్మ వల్ల అటువంటి అతిక్రమణలు కొన్ని జరిగాయి. వాటి కారణంగా అతడే మాత్రమూ తప్పించుకోలేడన్న నమ్మకంతో వున్నాడు చరణ్‌శర్మ పై అధికారి.

చరణ్‌శర్మకూ అతడి పై అధికారికి జరుగుతున్న పోరాటం న్యాయం కోసం కాదని, అది పరస్పర విరోధమని ఎందరికో తెలుసు. వారిలో నేనూ వున్నాను.

చరణ్‌శర్మపై ఎంక్వయిరీ కమిటీ రావడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించలేదు. కానీ నన్ను చైర్మన్‌గా వుండమనడం నేను నమ్మలేని నిజం.

సాధారణంగా ఇలాంటి పదవులు జాతీయ స్థాయిలో ప్రముఖులనిపించుకున్నవారినే వరిస్తాయి. నేను అంతర్జాతీయ సైన్స్ పత్రికల్లో వ్యాసాలు ప్రచురించి వున్నప్పటికీ, నాలుగైదుసార్లు విదేశాలు వెళ్ళి వచ్చినప్పటికీ, సైంటిస్టుగా సీనియర్ పొజిషన్ చేరుకుని చాలా ఏళ్ళే అయినప్పటికీ– మా సంస్థలో అంతో ఇంతో గౌరవం (ప్రముఖ స్థానం కాదు) సంపాదించుకున్నానేమో కానీ జాతీయపరంగా నాకే విధమైన గుర్తింపూ లేదు. నాకంటే బాగా జూనియర్ అయిన చరణ్‌శర్మకున్నపాటి గుర్తింపు కూడా నాకు లేదు. గుర్తింపు కావాలంటే మన దేశంలో చొరవైనా వుండాలి, గాడ్ ఫాదరైనా వుండాలి. రెండూ లోపించినవాణ్ణి నేను!

సైన్స్ రాజకీయాలకు సంబంధించిన ఈ పోరాటంలో ఇద్దరు ప్రముఖుల మధ్య జరుగుతున్న అహంకార సంఘర్షణ మధ్య ఒక అనామకుడుగా నేను తీర్పరిని కావడం నాకిష్టం లేదు. ఆ వివరాలన్నీ ఇవ్వడం ఇష్టంలేక ఫోన్‌లో సింపుల్‌గా సారీ చెప్పాను.



**గాడ్ ఫాదర్ కు గుడ్‌బై**

సుభాష్ పై తన గాడ్ ఫాదర్ అనీ ఆయనతో తన 'సంబంధం' ఆత్మీకమైనదనీ నిన్నా మొన్నటివరకూ చెప్పుకు తిరిగిన మహిమా చౌదరి ఈమధ్యనే ఆయనమీద కోర్టులో కేసు వేసింది. ఈ మధ్య విదేశాల్లో పాటల షో కోసం తన అనుమతి లేకుండా ఒప్పుకున్నందుకు సుభాష్ ఆమెకు కోర్టు నోటీసులు పంపించాడు. అందరి చేత మిస్ కాన్ఫిడెన్స్ అనే బిరుదును పొందిన మహిమా బేలా పడిపోకుండా సుభాష్ మీద తనూ ఓ కేసుపెట్టి గెలిచింది కూడా.

కథ అంతటితో అయిపోయిందనుకున్నాను. కానీ సరిగ్గా రెండు రోజుల తర్వాత ఫోన్ చేసిన వ్యక్తి విమానంలో మా ఊరొచ్చేశాడు. ఆయన స్వయంగా నన్ను కలుసుకున్నాడు. ఎంక్వయిరీ కమిటీ చైర్మన్‌గా వుండమని మళ్ళీ నన్ను కోరాడు.

మళ్ళీ నేను సారీ చెప్పాను.

"ఏమిటి మీ అభ్యంతరం?" అన్నాడాయన.

"నేనొక అనామకుణ్ణి" అన్నాను.

"పాంచజన్యం అనామకుడా? మీ కథలు మీ భాషలోనే కాదు, అన్ని భాషల్లోకీ అనువదించబడి అందరినీ అలరిస్తున్నాయి" అన్నాడాయన.

అది పూర్తిగా నిజం కాదు. ఒకటీ అరా కథలు– ఒకటో రెండో భాషల్లోకి అనువదించబడ్డాయి నావి. అంతే! కానీ ఆయన మాట అన్నింటికీ కాదనడమెందుకులే అని ఆ విషయమై వాదించక, "ఎంక్వయిరీ కమిటీ నా వృత్తికి సంబంధించిన విషయం. రచనలు నా వృత్తి కాదు. నా వృత్తిలో నేను అనామకుణ్ణి" అన్నాను.

ఇప్పుడూ ఆయన ఏదో అబద్ధం చెప్పి నా మాటను ఖండిస్తే బాగుండేది. కానీ ఆయన ఇంచుమించుగా నా అభిప్రాయంతో ఏకీభవిస్తూ "ప్రముఖులందరికీ పై అధికారితో కనెక్షన్సున్నాయి. ఎంక్వయిరీ కమిటీలో తనకు న్యాయం జరగాలని చరణ్‌శర్మ ఆకాంక్షిస్తున్నాడు. మీకు ఆ సంస్థ అధికారితో ఏ విధమైన కనెక్షనూ లేదు" అనేశాడు.

మనసు చివుక్కుమన్నా "అయితే ప్రీతమ్ సాహు వున్నాడుగా– అతడికి మధ్యనే ఏదో అవార్డు కూడా వచ్చింది. సాహుకి ఆ సంస్థ అధికారికి ఏ కనెక్షన్సూ లేవని నేను రాసివ్వగలను" అన్నాను.

"నిజమే– కానీ వాళ్ళిద్దరికీ గొడవలున్నాయి. ఏ మీటింగులో కలిసినా ముఖాముఖాలు చూసుకోరు. ఆ సంస్థ అధికారి సాహుని చైర్మన్ చేస్తే ఒప్పుకోడు" అంటూ ఆయన తేల్చిపారేశాడు.

ఒకసారి మొదలెట్టేక తప్పతుందా— మరిన్ని పేర్లతో ముందుకు వచ్చాను. అసలే రచయితనేమో— దేశంలోని చాలామంది సైంటిస్టుల్ని వారి వారి అనుభవాలతో సహా ఎరిగున్నవాడిని నేను.

గౌతమ్ చౌదరి పేరు చెప్పాను. అతగాడు గట్టివాడే కానీ అతడి సబ్జెక్టు ఫిజిక్స్. చరణ్‌శర్మది కెమికల్ ఇంజనీరింగ్. చైర్మన్ ఎంక్వయిరీ చేసేది రీసెర్చి ప్రాజెక్టు కదా— అందులోని కెమికల్ ఇంజనీరింగ్ మనిషే కావాలి.

అప్పుడు నేను కెమికల్ ఇంజనీరు ఉమేష్ సక్సేనా పేరు చెప్పాను. అతడు కూడా నాకంటే పేరున్నవాడే! కానీ అతగాడు సైంటిస్టుల అసోసియేషన్‌లో మెంబరు. మెంబర్స్‌కు పక్షపాతముంటుంది. నేను మెంబర్ని కాను కాబట్టి నా పేరు వచ్చింది.

ఈ విధంగా మరో రెండు పేర్లయ్యాక నాకు మన ప్రభుత్వ విధానాలపై వున్నట్టుండి గౌరవం పెరిగిపోయింది. ఎంక్వయిరీ కమిటీ చైర్మన్ నియామకం విషయం ఇంత పకడ్బందీగా జరుగుతుందని నాకు తెలియదు. విషయాన్ని అన్ని కోణాల నుంచి లోతుగా పరిశీలించడంలో— నేను నా రచనల విషయంలో కూడా ఈ స్థాయికి చేరుకున్నానా అన్న అనుమానం కలిగింది. అయితే ఈ ఎంక్వయిరీ కమిటీకి దేశం మొత్తం మీద నేను తప్ప మరెవ్వరూ చైర్మన్ కాతగ్గ అర్హతలను కలిగిలేరని అప్పటికి నాకు నమ్మకం వుట్టేసింది.

నేను మెత్తబడుతున్నానని ఆయన గ్రహించినట్టున్నాడు "తప్ప చరణ్‌శర్మది కావచ్చు. అతడి పై అధికారిది కావచ్చు. ఈ విషయమై జరిగిన నిష్పక్షిక విచారణ నుంచి బయటపడిన అంశాలపైనే మన దేశపు సైన్స్, సైంటిస్టుల భవిష్యత్తు ఆధారపడి వుంది. అందుకే ఈ విచారణకు పాంచజన్యాన్ని ఎన్నుకున్నాం" అన్నాడు.

"అది సరే— కానీ నాకు తలపై భారం మోయడం నచ్చదు. ఇదెంత తొందరగా అయిపోతే అంత తేలిగ్గా వుంటుంది నాకు. సాధారణంగా మన ఎంక్వయిరీ కమిటీలు ఏళ్ళ తరబడి కూర్చుని చివరకు ఏమీ తేల్చవు" అన్నాను.

"అయ్యో, నేనింత హడావుడిగా ప్లేన్‌లో మిమ్మల్ని కలుసుకుందుకు వచ్చిన కారణమూ అదే! రచయితగా ఈ సబ్జెక్ట్‌పై మీకు మంచి గ్రాస్ప్ వుంది. సైంటిస్టుగా ఈ సమస్య స్వరూప స్వభావాలను ఆకళింపు చేసుకోవడం మీకు చాలా సులభం. మనస్సాక్షికే ప్రాధాన్యత నిచ్చే మీరు ఏ ప్రభావాలకూ లొంగరు. మీవంటివారు చైర్మన్‌గా వుంటే మొత్తం వ్యవహారమంతా తేల్చడానికి ఒకే ఒక్క సిటింగ్ చాలు. అందుక్కూడా సరిగ్గా పదంటే పది రోజులే టైముంది" అన్నాడాయన.

నేను తెల్లబోయి "మరీ పది రోజులా— పదిరోజుల్లో ఏమవుతుంది?" అన్నాడు.

ఆయన నవ్వి, "ఎంక్వయిరీ గురించి పెద్ద ఫైలు తయారయింది. అందులోని ముఖ్యాంశాలన్నీ నోట్స్ తీయించి మీకు వెంటనే కొరియర్‌లో పంపిస్తాను. రెండు రోజుల్లో మీకది అందుతుంది. ఆ తర్వాత మీరు నాలుగు రోజులు టైము తీసుకోండి. బాగా ఆలోచించండి. అయిదో రోజున మీరు ఢిల్లీలో వుంటారు. కమిటీ మీటవుతుంది. రోజంతా చర్చలు జరిపించండి. కావాల్సిన విచారణ చేయండి. అవసరమైతే మీ ప్రశ్నలకు సమాధానమివ్వడానికి చరణ్‌శర్మా, పై అధికారి ప్రతినిధీ వుంటారు. సాయంత్రానికల్లా మీ రిపోర్టు ఫైనలైజ్ చేయండి. మీ నిర్ణయానికి అంతా కట్టుబడతారు" అన్నాడు.

ఆరోజు జులై అయిదు. పదిహేనో తేదీకి రిపోర్టు బయటపడాలి. ఎందుకంటే జులై ఇరవయ్యో తేదీన సైన్స్ పాలసీకి సంబంధించిన నిర్ణయాలు కొన్ని ఫైనలైజ్ చేయాలి. 'ఆ చర్చల్లో సైంటిస్టుల తరపున చరణ్‌శర్మ పాల్గొనాల్సి వుంది. తనపై ఎంక్వయిరీ పూర్తయ్యేదాకా ఆ చర్చల్లో పాల్గొనని అతడు భీష్మించాడు. దేశంలో అతడి వెనుక వున్న సైంటిస్టుల సంఖ్య తక్కువదేమీ కాదు. అందుకే ఈ ఎంక్వయిరీ కమిటీకి అర్జన్సీ వచ్చింది.


అర్జన్సీ సంగతి విని నేను కాస్త భయపడ్డాను. జులై ఏడుకి నాకు ఫైల్నించి నోట్స్ అందుతాయి. పదకొండున కమిటీ మీటింగ్. సాధారణంగా నేను నిర్ణయాలు తొందరగానే తీసుకోగలను. కానీ దేశంలో సైన్స్ పాలసీ నిర్ణయాలకు ముందు రానున్న రిపోర్టిది!

ఆయన నా భుజం తట్టి "కొత్తగా చైర్మన్ అయ్యారు కాబట్టి కంగారు పడుతున్నారు. మా సహకారంతో ఏడాది పని ఒక్కరోజులో చెయ్యగలరు" అన్నాడు.

నేను చైర్మన్ అయ్యాను. ఆయన వెళ్ళిపోయాడు.

ఏడో తారీకు వచ్చింది. కొరియర్‌లో పార్సిల్ వచ్చింది. ఆతురతగా అందుకున్నాను. తీరా చూస్తే అది ఎంక్వయిరీ కమిటీకి సంబంధించినది కాదు. ఎవరో తమ కథల పుస్తకాల కాంప్లిమెంటరీ కాపీలను పంపారు— రివ్యూ కోరుతూ.

ఆ మర్నాడు కూడా కమిటీకి సంబంధించిన కాగితాలేం నాదాకా రాలేదు. కానీ నా పేరుతో ఎంక్వయిరీ కమిటీ గురించిన వార్త అన్ని పేపర్లలోనూ వచ్చింది. నా పేరు క్కూడా అంతో ఇంతో ప్రాముఖ్యత ఇవ్వబడింది. ఆ వార్త చదివిన వాళ్ళందర్నించీ కాకపోయినా—






చాలా ఫోన్లే వచ్చాయి నన్నభినందిస్తూ.

తెరచాటు మనిషిని నేను అయినా ఈ గుర్తింపు నాకు కొంత ఆనందాన్నిచ్చింది. కానీ తొమ్మిదో తారీకుక్కూడా కొరియర్ రాలేదు. ఏం చేయాలో అనుకుంటుండగా ఢిల్లీనుంచి ఫోన్ వచ్చింది. కొరియర్ గురించేమో అనుకున్నాను— కానీ కమిటీ మీటింగ్ పద్నాలుగుకు వాయిదాపడిందని, ఎయిర్ టికెట్ను ఆ విధంగా మార్చుకోమని సమాచారం. నేను కంగారుపడి కొరియర్ గురించి చెప్పాను.

"అయ్యో, ఆ నోట్స్ మీకింకా చేరలేదా? ఈ కొరియర్స్ ఎప్పుడూ ఇంతే— ఈ మెయిల్లోనో, ఫాక్స్ ద్వారానో సంప్రదిద్దామంటే ఇది కాన్ఫిడెన్షియల్స్ మేటర్" అన్నాడాయన బాధపడుతూ.

"నేనేం చేయను?" అన్నాను అసహాయంగా.


"ఇప్పుడే మళ్ళీ ఇంకో కాపీ కొరియర్లో పంపుతాను" అని ఫోన్ పెట్టేశాడాయన. అయితే ప్రయాణం నాటిక్కూడా నాకా కొరియర్ అందలేదు.

పద్నాలుగున పన్నెండు కాకుండా ఢిల్లీలో వాలాను. నాకోసం ఎయిర్పోర్టుకు కారొచ్చింది. నన్ను గెస్ట్హౌస్కు తీసుకెళ్ళింది. అక్కడి సదుపాయాలన్నీ ఎంజాయ్ చేశాను. భోంచేశాను.

మధ్యాహ్నం మూడింటిదాకా ఆయన్నుంచి ఫోన్కోసం ఎదురుచూసి చివరకు నేనే ఫోన్ చేశాను. ఆయన ఆశ్చర్యంగా "అయ్యో, నిద్రపోలేదా మీరు?" అన్నాడు. ప్రయాణంలో అలసిపోయుంటానని ఈ రోజుకి విశ్రాంతి తీసుకుంటానని అనుకుంటున్నాడట ఆయన. అందుకని మీటింగ్ రేపు ఉదయం పదింటికి ఫిక్స్ చేశాడట.

"ఇంతవరకు నేను నోట్స్ చూడలేదు" అన్నాను.

ఆయన చాలా నొచ్చుకున్నాడు. నాకో ఫోన్ నెంబరిచ్చి "ఇక్కడ నా



**లేటు ప్రేమ**

ఇంతకు ముందు బాబీ డియోల్తో ప్రేమాయణం నడిపి అతనికి పెళ్ళి కావడంతో దెబ్బతిని టి.వి యాంకరింగ్ తో తెగ బిజీ గా వుంటున్న ఒకప్పటి హార్ట్ థ్రాబ్ నీలమ్ ఒక ముసలాయనతో ప్రేమలో పడిందని వినికిడి. ఈ విషయం బాలీవుడ్ కోడై కూస్తోంది.

మాట కంటే మీ మాటకు విలువెక్కువుంటుంది. వెంటనే ఫోన్చేసి నోట్స్ గురించి అడిగేయండి" అన్నాడాయన.

ఆ నెంబరుకు ఫోన్ చేశాను. ఎవరిదో గొంతు నిర్లక్ష్యంగా పలికింది. నేను ఫలానా అని చెప్పగానే ఆ గొంతు వినయంగా మారిపోయింది. నేను కాస్త తీవ్ర స్వరంతోనే సంజాయిషీ అడిగాను. నోట్స్ గురించి—

"వన్ మినిట్ సార్—" అన్నాడతను. కానీ అంతకంటే తక్కువ వ్యవధినే తీసుకుని "కొరియర్స్ పని చూసే అతడు సెలవులో వున్నాడు. ఈ రోజే డ్యూటీలో చేరాడు. ఉత్తరం పంపేశాడు సార్" అన్నాడు చాలా వినయంగా.

"పంపి ఏం లాభం? నేను ఢిల్లీ వచ్చేశాను. గెస్ట్ హౌస్లో వున్నాను. ఆ నోట్స్ కాపీ ఇక్కడకు పంపగలరా?" అన్నాను కాస్త చిరాగ్గానే.

"వన్ మినిట్ సార్!" అన్నాడతను మళ్ళీ. కానీ ఈసారి పది నిమిషాలు పట్టింది, "సారీ సార్! ఈ లెటర్ టైప్ చేసినతడు సీట్లో లేడు. లొకేట్ చేయడం కష్టంగా వుంది. నేనే తమకు మరో అయిదు నిమిషాల్లో ఫోన్ చేస్తాను— అయాం ఎక్స్ట్రీమ్లీ సారీ ఫర్ ది ఇన్కన్వీనియన్స్ సార్" అంటూ అతి వినయంగా వచ్చింది బదులు.

ఫోన్ పెట్టేశాను. అరగంటలో వచ్చింది అతడి ఫోను. ఆ లెటర్ టైప్ చేసినతడు సెలవట. అతడు లేనిదే నాకు టైప్ చేసిన లెటర్ని కంప్యూటర్లో ట్రేస్ చేయడం సాధ్యం కాదట. అతడు మళ్ళీ వినయంగా సారీ చెప్పి తన బాధ్యత తీర్చుకున్నాడు.



**పాత వైరం–కొత్త స్నేహం**

జూహీచావ్లాకు సన్నీడియోల్కు ఒకప్పుడు కొంచెం చనువు వుండేది. చనువుతో పాటు కొంత గొడవలూ వచ్చాక ఇద్దరూ కలిసి నటించడం మానేశారు. మళ్ళీ ఇప్పుడు ఇద్దరూ కలిసి నటించేందుకు ఒప్పందాలు చేసుకున్నారు. ఈ ఒప్పందంతో సన్నీ ఇద్దరు గర్ల్ఫ్రెండ్స్ రవీనా, డింపుల్ గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయట.

సాయంత్రం అయిదింటికి నాకోసం కారొచ్చింది. ఊరు చూడాలన్నా, షాపింగ్ చేయాలన్నా— అంతా నా ఇష్టం.

ఉత్తినే కూర్చుంటే ఏమీ తోచలేదు. కారు వాడుకున్నాను. ఎనిమిదింటికి గెస్ట్ హౌస్ చేరుకుంటే ఆయన అక్కడ నాకోసం ఎదురుచూస్తున్నాడు. ఆయనతో మరి ముగ్గురున్నారు. వాళ్ళు కమిటీ మెంబర్లట.

పరస్పరం పరిచయాలయ్యాయి. వారిలో ఒకాయన జూనియర్ లెవెల్లో సైంటిస్టు. మరొకాయన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు. ఇంకొకాయన లీగల్ ఎక్స్పర్ట్.

"ఒక్కరోజులో మన విచారణ పూర్తవుతుందంటారా?" అన్నాను లీగల్ ఎక్స్పర్ట్ వంక అనుమానంగా చూస్తూ.

లీగల్ ఎక్స్పర్ట్ నవ్వి "ఆ గ్యారంటీ వుంది కాబట్టే— ఈ రోజు మీటింగును రేపటికి వాయిదా వేయించాను" అన్నాడు.

ముందు నాకు అర్థం కాలేదు. తర్వాత తెలిసినదేమంటే ఈ మీటింగ్ మామూలు హోటల్లో కాక ఫైవ్స్టార్ హోటల్లో జరగాలని లీగల్ ఎక్స్పర్ట్ పట్టుట. ఆయనడిగిన స్టార్ హోటల్లో రేపే ఖాళీ వుంది.

ఓ గంటసేపు మేము అవీ ఇవీ కబుర్లు చెప్పుకున్నాం. రాజకీయాలు, క్రీడారంగం, సినిమాల్లో అసభ్యత గురించి చర్చలయ్యాక, "చాలా విషయాల్లో మీ అభిప్రాయాలొక్కటే— మోస్ట్ హార్మోనియస్ కమిటీ మీది" అంటూ మెచ్చుకున్నాడాయన. అందరం సంతోషించాం.

మర్నాడు పదింటికి మీటింగు. అనుకున్న టైముకి అందరం ఒక్క చోట చేరాం. మేము చర్చలు ప్రారంభించబోయే సమయానికి దేశపు సైన్స్ భవిష్యత్తును నిర్ణయించే పెద్ద అధికారి మా రూంకి వచ్చాడు. అంత పెద్దాయన మా ముందుకు వచ్చేసరికి అప్రయత్నంగా అంతా అంతా లేచి నిలబడితే ఆయన వినయంగా "విత్ ది పర్మిషన్ ఆఫ్ ది



★

అనుమానం
కంటికి, కడుపుకి
అవస్థ

★

క్షీణిస్తోంది
గేటుకు కట్టిన
కుక్క బ్రతుకు

★

కొండనకాచి
పల్లెను సాగుతున్నసారాలా
వాగు వంకల్లో కొత్తనీరు

★

జీవితం
ఉప్పెనల హోరు
ఎదురీత

★

మనిషిని, మనసుని
ముందుగా చంపుతోంది
తెల్సిన మరణం

★

గ్రామం
వలస పక్షలు
ఒంటరి చెట్టు

★

స్వప్నం
చీకటి పయనం
వెలగుల గమ్యం

కాటుబోయిన అమన్ రవి.

చెయిర్" అంటూ మాతో కలిశాడు. చైర్మన్‌గా నాకు అంతులేని గౌరవాన్నిస్తూ మమ్మల్ని కూర్చోమని తను నిలబడి "విత్ ది పర్మిషన్ ఆఫ్ ది చెయిర్" అంటూ ఉపన్యాసం మొదలు పెట్టాడు.

మన సైంటిస్టులు ఏ దేశపు సైంటిస్టులకూ తీసిపోరని- మన విధానాలన్నీ లోపభూయిష్టమని ముందన్నాడాయన. ఒక్కొక్క లోపాన్నే తానెలా సవరించుకుంటూ వస్తున్నాడో కాసేపు వివరించాడు. మా కమిటీ నియామకం- దేశ కమిటీల చరిత్రలోనే ఒక విప్లవమన్నాడు. ఉద్దేశానికి అనుగుణంగా కమిటీ చైర్మన్‌ని, మెంబర్లని నియమించి దేశంలోని సైన్స్‌కి న్యాయం చేకూర్చగలుగుతున్నందుకు తనకు గర్వంగా వుందన్నాడు. క్లుప్తంగా కమిటీ మెంబర్లని పొగిడాడు. నన్ను కాస్త విశేషంగా పొగిడాడు. సైంటిస్టులోని రచయిత సైన్స్‌కు మరింత న్యాయం చేకూర్చగలడని- మా కమిటీ నిర్ణయానికి తాను అన్నివిధాల కట్టుబడి వుంటాడని- ఎటొచ్చీ సాయంత్రానికల్లా రిపోర్టు సిద్ధం కావాలని కోరాడాయన. సాయంత్రమంటే నాలుగే- నాలుగున్నర కూడా కాదు.

ఆయన ఉపన్యాసం పన్నెండున్నరకు ముగిసింది. దానిమీద మెంబర్లకేవో సందేహాలు కలిగాయి. ఇంచుమించు గంట పట్టింది- అవి తీరడానికి!

లంచికి టైమయింది. ఆయన మాతోపాటు లంచి తీసుకుని- తన దారిన తాను వెళ్ళిపోయాడు.

అప్పటికి మూడయింది.

నేను, నా మెంబర్లు బద్ధకంగా మీటింగ్ రూమ్‌కి చేరాం. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుకు కళ్ళు మూతలుపడుతున్నాయి.

ఇంక మాకు గంటే టైముంది. ఏం చేయాలి? విషయమేమిటో పూర్తిగా తెలియకుండా ఎవర్నీ ప్రశ్నించకుండా- నిర్ణయం తీసుకోవడమెలా?

నేను మెంబర్లతో ఈ విషయమై చర్చ ప్రారంభించాను.

"మీరేం కంగారు పడకండి. నేనున్నానుగా" అన్నాడు లీగల్ ఎక్స్‌పర్ట్.

మాముందు ఫైళ్ళున్నాయి. అందరం తలొకటీ అందుకున్నాం. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు జోగుతున్నాడు. లీగల్ ఎక్స్‌పర్ట్ కులాసాగా కుర్చీలో వెనక్కు వాలాడు. జూనియర్ లెవల్ సైంటిస్టు మాత్రం చాలా శ్రద్ధగా ఫైలు చదువుతున్నాడు. అతణ్ణే ఇన్‌స్పిరేషన్‌గా తీసుకుని నేను ఫైల్ తెలిస్తే అదో మహా సముద్రం. అయినా చూడసాగాను.

టైము మూడూ నలభై అవుతుండగా నన్ను చైర్మన్ని చేసినాయన వచ్చాడు. నన్ను చూస్తూనే "విత్ ది పర్మిషన్ ఆఫ్ • చెయిర్" అని ఆలస్యానికి మన్నించమన్నాడు. లంచ్‌కి జాయిన్ కాలేనందుకూ క్షమించమన్నాడు.

"ఏమైతేనేం టైముకు మీకందజేయగలిగాను" అంటూ నా చేతికో పుస్తకాన్ని అందించాడు.

అదేమిటోనని చూశాను. పుస్తకం కాస్త లావుగానే వుంది. దాని మీద టైటిల్ చూసి స్తబ్దయిపోయాను. అది భవిష్యద్వాణిలా వుంది "మినిట్స్ ఆఫ్ ది మీటింగ్ బై ది ఎంక్వయిరీ కమిటీ హెల్డ్ ఆన్ జులై 15..."

మేము మా కమిటీలో ఏం నిర్ణయాలు తీసుకున్నామో ఆ పుస్తకంలో వున్నాయి. నేను చదవబోతుంటే ఆయన వినయంగా ముందుకు వచ్చి "విత్ ది పర్మిషన్ ఆఫ్ ది చెయిర్" అంటూ పుస్తకంలోని పేజీలు తిప్పి ఆఖరు పేజీ దగ్గర ఆగాడు.

ఆ పేజీలో ఎనిమిది పంక్తుల మేటర్ వుంది. ముగ్గురు మెంబర్ల పేర్లున్నాయి. అట్టడుగున చైర్మన్‌గా నా పేరుంది.

"సంతకం చేయడానికి సంకోచించకండి. లీగల్ ఎక్స్‌పర్ట్‌ని నేను చెబుతున్నాను" అన్నాడు నా కమిటీలోని లీగల్ ఎక్స్‌పర్ట్ మెంబరు.

"ఆయనకేం సంకోచం లేదు. కానీ ప్రొసీజర్ ఫాలో కావాలి కదా- ముందు మీరు సంతకాలు పెట్టండి- తర్వాతే చైర్మన్ సంతకం. ఈ రిపోర్టు కూడా ఆయనే మీకు స్వయంగా అందజేస్తాడు" అన్నాడు ఆయన.

నాకు బుర్ర పనిచేయడం మానేసింది. అయినా ఏ మూలనో కలుక్కుమంటుంటే, "నేనొకసారి ఇది చదవొచ్చా?" అన్నాను.

ఆయన టైము చూసుకుని, "సరిగ్గా నాలుగింటికి పెద్ద అధికారి వస్తాడు. ఆయనకూ టైమంటే టైమే! అప్పటికే రిపోర్టు మీద సంతకాలు అయిపోవాలి. మీ కాపీ మీకుంటుంది కదా! రాత్రి తీరుబడిగా రూంలో చదువుకోవచ్చు" అన్నాడు.

అప్పటికాయన మరికొద్ది కాపీలను నాకందించాడు. నేను అప్రయత్నంగా మెంబర్స్కందించాను. వాళ్ళు చకచకా సంతకాలు పెట్టారు. చివరగా సంతకాలు పెడుతూ నేను మనసులో లెక్కపెట్టుకున్నాను- మొత్తం పది కాపీలు.

ఆయన నాకొకటీ, మెంబర్సు ముగ్గురికీ తలొకటీ కాపీలు పంచాడు.

తమకు తామే ఈ మినిట్స్ తయారుచేసుకోగలిగినప్పుడు- నాకోసం వారందరూ ఇంతగా తాపత్రయపడ్డారేమని నాలో ఓ సందేహం బయలుదేరింది. ఆ వెంటనే వారు నన్నే ఎందుకెన్నుకున్నారో అర్థమూ అయింది.

నా పేరు పాంచజన్యం.

పాంచజన్యం ఒక శంఖం.

శంఖంలో పోస్తేనే కదా తీర్థమయ్యేది!

అంతలో గుమ్మం దగ్గర పెద్ద అధికారి ప్రత్యక్షమయ్యాడు "విత్ ది పర్మిషన్ ఆఫ్ ది చెయిర్...".

టైము చూసుకుంటే సరిగ్గా నాలుగయింది.

●